
## రాతిదూలం లాగుడు పోటీలు ప్రారంభోత్సవంలలో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి



రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి



గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

**బొమ్మనహాళ్, మార్చి 11 ప్రభాతవార్త:**
బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎన్నే రంగనాథస్వామి రథోత్సవం సందర్భంగా రెండో రోజు సోమవారం జడ్పిటిసి లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన రాతిదూలం లాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఉత్సాహపరచడానికి, అనంతపురం జిల్లా నుండే కాక వైయస్ఆర్ కడప జిల్లా నుంచి కూడా ఈ పోటీల్లో పాల్గొనడానికి రైతులు బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ గ్రామానికి రావడం శుభ పరిణామమని తెలిపారు. ఈ రాతి దూలం లాగుడు పోటీలు లోకేష్, వైఎస్ఆర్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వైయస్ఆర్ కడప జిల్లా వేంపల్లె నగరగామ వాసి పుష్పులేటి రమణయ్య మొదటి బహుమతి రూ.30వేలు, అనంతపురం జిల్లా ధాబాల గ్రామ వజ్రకరూరు మండల వాసి చిన్న కుల్లాయప్ప రెండో బహుమతి రూ.25వేలు, బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ వాసి బసన్న మూడవ బహుమతి రూ.20వేలు, కర్నూలు జిల్లా పత్తికొండ మండల వాసి మాధవరాజు నాలుగవ బహుమతి రూ.15వేలు, బొమ్మనహాళ్ మండలంలోని లింగదహాళ్ గ్రామ వాసి వీరస్వామి ఐదో బహుమతి రూ.10వేలు, అనంతపురం జిల్లా విడపనకల్లు గ్రామ వాసి లింగేశ్వర ఆరవ బహుమతి రూ.5వేలను గెలుపొందిన ఎద్దుల యజమానులకు ఆయన చేతుల మీదుగా నగదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లోకేష్, సర్పంచ్ నాగవేణి వన్నూరుస్వామి, మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపిపి రమేష్, జడ్పిటిసి పద్మావతి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ సర్పంచ్ గురురాజ్‌గౌడ్, దేవేష్, ఎల్.ఉమారాజ్, ఎర్రగుంట కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, ఎంపిటిసి వన్నూరప్ప, వైస్ సర్పంచ్ తిప్పేస్వామి, కల్లుహోళ్ సర్పంచ్ వీరన్నగౌడ, గోవిందవాడ గ్రామ స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కుందుర్పి, మార్చి 11 ప్రభాతవార్త**
కుందుర్పి మండల కేంద్రానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ కుమారుడు మౌర్య అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుమారుడు యశ్వంత్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి చికిత్స నిమిత్తం 10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయనతోపాటు అమిలినేని సురేంద్రబాబు అల్లుడు నవీన్, కుందుర్పి మండల నాయకులు పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు, కుందుర్పి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, అనంతపురం బోయ ఈరన్న, కలవడం జరిగింది. అమిలినేని సురేంద్రబాబు గెలుపుకోసం కృసి చేస్తానని గంగాధర హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేయండి



తాడిమర్రిలో పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, మార్చి 11 ప్రభాతవార్త**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాడిమర్రి మండలంలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తాడిమర్రి ఎస్ఐ నాగస్వామి భరోసా కల్పించారు. సోమవారం ఆయన కేంద్ర సహాయ బలగాలతో లాంగ్‌మార్చ్ నిర్వహించారు. ఎస్‌డిపిఓ పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధాన నగరాల గుండా గ్రామంలోని మరికొన్ని వీధుల్లో లాంగ్ మార్చ్‌నిర్వహించి ప్రజల్లో భయాందోళనను తొలగించారు. ప్రజల మనస్సులో ఉన్న భయాందోళనను తొలగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తాడిమర్రి పోలీసులు కేంద్ర బలగాలు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని, ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పిలుపునిచ్చారు. పోలీసుల లాంగ్ మార్చ్ పోలీస్ స్టేషన్‌నుంచి తాడిమర్రి మెయిన్ బజారు మీదుగా ఉన్నత పాఠశాల మసీదు రోడ్డు మద్దెల చెరువు రోడ్డు, కురువ వీధి తదితర ప్రాంతాల్లో నిర్వహించడంతో గ్రామ ప్రజలు అభినందించారు.

## ఆహారం పరిశుభ్రతపై శిక్షణా కార్యక్రమం



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 11 ప్రభాతవార్త**
గుడిబండ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎంపిఎం ముత్యాలప్ప ఆధ్వర్యంలో ఆహార పోషణ ఆరోగ్యం, పరిశుభ్రతపై వీఓఏలు, సిసిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలములోని విఓఏలు, సీసీలకు మొదటి రోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ శిక్షణా సమావేశానికి 52 మంది వివోఏలకు 48 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ సమావేశ్మానికి ఏరియా కోఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు, ట్రైనర్, హెచ్‌డి సిసి జనరల్ సీసీలు, విఓలేలు, ఎంఎస్ లీడర్లు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

## 14వ వార్డులో పర్యటించిన తలారి రంగయ్య



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 11 ప్రభాతవార్త**
కళ్యాణదుర్గం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో పర్యటనలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ.. జగనన్నకు మద్దతుగా ఫ్యాన్ గు ర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను ఎంపి తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి కరపత్రాలను ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలకు అందజేశారు.

## సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలి.. సీపీఎం


**డి.హీరేహాళ్, మార్చి 11 ప్రభాతవార్త:**



బ్రాంచ్ మేనేజర్‌కు విపతిత్రం అందిస్తున్న దృశ్యం

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.లోకేష్, మండల కార్యవర్గ సభ్యులు ఎం. మల్లికార్జునలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌కు వారు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగు సంవత్సరాల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో రాజకీయ పార్టీలకు వచ్చిన విరాళాలు మార్చి 6వ తేదీ లోపల ఎన్నికల కమీషనర్‌కు వివరాలు సమర్పించాలని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. అయినా ఇంతవరకు ఎన్నికల కమిషనర్‌కు వివరాలు అందజేయలేదని ఈ నెల 13వ తేదీకి ఎన్నికల కమిషనర్ ఏ రాజకీయ పార్టీకి ఎన్ని నిధులు వచ్చాయో ప్రకటించాలని ఆదేశించినప్పటికి ఎస్‌బిఐ బ్యాంక్‌కి ఇంతవరకు సమర్పించక పోవగా జూన్ 30కల్లా సమాచారం అంతా అందజేస్తామని చెప్పడం విచారకరన్నారు. దేశ వ్యాప్తంగా భారత ఒక కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ సీపీఎం ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంకుల ముందు నిరసన తెలుపుతున్నామన్నారు. ఉన్నత న్యాయస్థానం కోరిక ఎన్నికల బాండ్లు వివరాలు వెంటనే ప్రకటించాలని, బ్యాంకు ఉన్నతాధికారులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హెచ్.రవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సిద్ధాపురంలో దాహార్తిని తీర్చిన ఎంపిపి పవిత్ర




**డి.హీరేహాళ్, మార్చి 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని హెచ్.సిద్ధాపురం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంపిపి పవిత్ర, మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచ్ రుద్రేష్‌లు గ్రామంలో బోరు వేయించి ప్రజల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గ్రామంలలో నీటి సమస్య ఉందని నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన ఆదేశాల మేరకు గ్రామంలో బోరు వేయించినట్లు తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు ముందస్తుగా గ్రామంలో బోరు వేశామన్నారు. దీంతో దాదాపు 3ఇంచుల నీళ్లు పుష్కలంగా లభించాయన్నారు. దీంతో గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేసి ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి హైమావతి, గ్రామ వైసిపి నాయకులు రవిగౌడ, డిష్ గవిసిద్ధ, కట్టే బసప్ప, సిద్దలింగ, ఉమేష్, నారాయణ, బి.గవిసిద్ధ పాల్గొన్నారు.

## మద్ధానేశ్వరస్వామికి వెండి కవచం కానుక



వెండి కళశాన్ని అందిస్తున్న మద్దానప్ప కుటుంబం...

**రాయదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త**
రాయదుర్గం మండల పరిధిలోని 74ఉడేగోళం గ్రామంలో కొలువైన శ్రీ మద్ధానేశ్వరస్వామికి గుమ్మఘట్ట మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన మద్దానప్ప కుటుంబ సభ్యులు రూ.1.16లక్షల విలువైన వెండి పంచ కళశాన్ని కానుకగా అందించారు. సోమవారం స్థానిక దేవాలయంలో కమిటి అధ్యక్షులు బసవరాజు సమక్షంలో దేవాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి



లోకేష్‌బాబుకు మెమోంటో అందిస్తున్న వాల్మీకి ఉపాధ్యక్షుడు మలకన్న..

**రాయదుర్గం, మార్చి 11 ప్రభాతవార్త:**
వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమసేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబుకి వినతిపత్రం అందించారు. ఆదివారం రాయదుర్గంలోని జరిగిన శంఖారావం బహిరంగ సభలో తెదేపా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సమక్షంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ సమస్యను పరిష్కరించాలని, వాల్మీకులు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నారని, కావున మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకుల ఎస్టీ ప్రతిపాదనను పరిష్కార మార్గం చూపాలని ఆయన అభ్యర్థించారు. దీంతో నారాలోకేష్‌బాబు స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని లోకేష్‌బాబు మలకన్నకు హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వాల్మీకులతో పాటు అన్ని బీసీ సామాజిక వర్గాలు ప్రస్తుతం టిడిపికి అండగా ఉన్నాయని, వాల్మీకులను ఎస్టీ పునరుద్ధరణలో గుర్తించేలా న్యాయం చేయాలని మలకన్న లోకేష్‌బాబును కోరారు.

## అనారోగ్యంతో టిడిపి నాయకుడు వేణుగోపాల్‌నాయుడు మృతి

- నివాళ్లు అర్పించిన టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి



నివాళులు అర్పిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త**
గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం రాజాపురం గ్రామానికి చెందిన తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు (37) హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. సోమవారం రాజాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యువనేత పెరుమాళ్ల జీవానందరెడ్డి వేణుగోపాల్‌నాయుడు మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. వేణు లాంటి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని ఈరోజు మన మధ్య లేకపోవడంచాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ కోసం శ్రమించిన వ్యక్తి వేణు అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన వేణు చిన్న వయసులోనే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని కార్యకర్తగా ముందుకు వెళ్లిన నాయకుడని ప్రతి నాయకులలోను చిరస్థాయిగానిలిచిపోయిన వ్యక్తి నీవు మా నుండి భౌతికంగా దూరమైనా నీ జ్ఞాపకాలు మమ్ములను వీడవన్నారు. మిమ్ములను మేము మరువలేమని నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. వేణు తెలుగుదేశం పార్టీ కోసం సేవ చేసుకుంటూ వచ్చానని వేణు భార్య కూడా తెలుగుదేశం పార్టీ సేవ కల్పించే భాగ్యం కల్పించాలన్న వేణు చివరి కోరిక బాబు ఆధ్వర్యంలో తప్పక నెరవేరుస్తామన్నారు. వేణుకి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు , వేణు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. వేణు మృతి చెందడంతో రాజాపురం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ అండగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు శోక సంద్రములో మునిగిపోయారు.

## కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**విడపనకల్లు, మార్చి 11 ప్రభాతవార్త**



తులసిప్రియ

మండలంలోని మేళాపురం గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 6, 11 తరగతుల్లో ప్రవేశం కోసం 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తులసిప్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుండి ఏప్రిల్ 11 వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, బడిమానేసిన పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు సంబంధిత్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఘనంగా మద్దానేశ్వర స్వామి రథోత్సవం



మద్దానేశ్వరస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం..

**రాయదుర్గం రూరల్, మార్చి 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని 74ఉడేగోళం గ్రామంలో వెలసిన శ్రీ మద్దానేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ రథోత్సవంలో భాగంగా ఉదయాన్నే రథోత్సవాన్ని పూలమాలలతో అలంకరించి స్వామివారి ప్రతిమను బ్రహ్మరథోత్సవంలో ఉంచి స్వామివారి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, రుద్రాబిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, పుష్పలంకరణ, వస్త్రలంకరణ, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం సాయంకాలం దాదాపు 4గంటల సమయంలో స్వామివారి బ్రహ్మరథోత్సవాన్ని ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో భక్తాదులు రథోత్సవాన్ని ఆలయం వద్ద నుండి పాదాల కట్ట వరకు లాగారు. ఈ రథోత్సవంలో వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, హొన్నే మల్లికార్జున, కే.మాధవరెడ్డి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, రవి తదితరులు స్వామివారిని దర్శించుకొని రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం మరియు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే
## మళ్లీ వైఎస్ఆర్‌సిపి రావాలి

- మండల కన్వీనర్ నరసిరెడ్డి జటిపిటీసి, గోవిందరెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజలీ



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

**చెన్నేకొత్తపల్లి, మార్చి 11 ప్రభాతవార్త**
రాష్టంలో సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ఆర్‌సిపి మళ్లీ అధికారంలోకి రావాలని మండల, కన్వీనర్, నరసిరెడ్డి, జడ్పిటిసి, గోవిందరెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజలి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా, స్థానికుల, నాయకులతో కలసి వెల్దుర్తి మ ఏడపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో నాయకులకు, ప్రజలు, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా, జగనన్న ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి, మరోసారి, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేయడా నికి, ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డోలా, రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, ఎస్‌టిడి శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధుల వినియోగంపై మున్సిపల్‌కౌన్సిల్ అత్యవసర సమావేశం

**గుత్తి, మార్చి 11 ప్రభాతవార్త**
గుత్తి మున్సిపాలిటీలో 15వ ఆర్థిక సంఘం నిధుల వ్యయంపై సోమవారం ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన అత్యసర కౌన్సిల్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2020 ఆర్థిక సంవత్సరం నుండి 2022 వరకు 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధుల వ్యయంకు సంబంధించి సిఎస్ఎంఎస్ నుండి రద్దు చేస్తున్నట్లు కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టిన 36 లక్షల అంచనా మేరకు నిర్మాణాలకు నిధులు చెల్లించే నిమిత్తం 2022-23 గాను 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకునేలా సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నూతన ఆలయాల నిర్మాణానికి టీటీడీ బోర్డు నుండి నిధులు మంజూరు

-ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి



వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**
ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో నూతనంగా నిర్మించనున్న 6 ఆలయాలకు దేవాదాయ ధర్మాదాయశాఖ టీటీడీ బోర్డు ద్వారా ఒక్కో దేవాలయానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులకు వివరాలు వెల్లడించారు. వజ్రకరూరు మండలం తట్రకల్లు గ్రామంలో సుంకలమ్మ ఆలయం, గంజికుంట గ్రామంలో మారెమ్మ ఆలయం, గూళపాళ్యం గ్రామంలో రామాలయం, చాబాల గ్రామంలో చాబాలమ్మ ఆలయం. గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో పెన్నోబిలేసుని ఆలయం, గుంతకల్లు మండలం చింతలాంపల్లి గ్రామంలో సుంకలమ్మ ఆలయం నిర్మాణానికి ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆలయాల నిర్మాణానికి దేవాదాయశాఖ టీటీడీ బోర్డు ద్వారా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ నూతన ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం మంజూరు చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. మర 4 ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరుకై టీటీడీ బోర్డుకు ప్రతిపాదనలు పంపినట్లు వై.శివరామిరెడ్డి తెలిపారు.

### కరవు మండలాలు ప్రకటించారు
## సహాయక చర్యలేవి..!

-తహశీల్దార్ కార్యాలయం ముందు ఇండియా కూటమి ధర్నా



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**
కరవు మండలాలను ప్రకటించి నెలలు గడిచిపోతున్నా ఇప్పటివరకు కరవు నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయంటూ ఇండియా కూటమి ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించింది. ఇండియా కూటమికు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వై.మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పొడపాటి రామానాయుడు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి, సీపీఐ నాయకులు కె.బి.చెన్నరాయుడు తదితరుల నాయకత్వంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడే బైటాయించి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరవుతో అల్లాడిపోతున్న రైతుల అన్ని రకాల రుణాలు రద్దు చేయాలని, పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30వేల రూపాయలు, పంట వేయని వారికి 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ పనులు కల్పించాలని, హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ ఆధునికీరణ చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీటి అందించాలని, వ్యవసాయానికి అంతరాయం లేకుండా 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల్లో చలనం లేకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజినేయులు, ప్రధాన కార్యదర్శి సోనియా శీన, కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, కార్యదర్శి హెచ్.హిదాయత్ ఖాన్, సీనియర్ నాయకులు బ్యాళ్ళ శివప్రసాద్, వజ్రకరూరు మండల కన్వీనర్ పి.శ్రీకాంత్‌వర్మ, కె.రమేష్, పి.రాము, కె.సూర్యనారాయణ, సూఫీ కరీం, అహమ్మద్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మోసగాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పండి

-4,600 మంది మహిళలకు రూ.8.62 కోట్లు చేయూత నిధుల విడుదలలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**
త్వరలో జరిగే ఎన్నికల్లో కల్లబొల్లి మాటలతో మీముందుకు వచ్చే మోసగాళ్లను ఓటుతో బుద్ధి చెప్పాలని మహిళలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సోమవారం వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించగా ఆయన హాజరై మండలంలోని 4,600 మంది లబ్దిదారులకు 8.62 కోట్ల రూపాయల సాయంను విడుదలచేసి మెగా చెక్కును ఆవిష్కరించారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సీయం జగన్ మహిళలకు అన్నింటా ప్రధాన్యతనిస్తూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత తదితరులు పాల్గొన్నారు.

### నిత్యం పోషకాహారం తీసుకొని
## వ్యక్తిగత శుభ్రత పాటించండి



గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వెంకటేష్‌నాయక్

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**
నిత్యం పోషకాహారం తీసుకొంటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ వెంకటేష్‌నాయక్ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ మాట్లాడుతూ రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు. గర్భవతులకు రక్తహీనతవల్ల కాన్పు సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని పుట్టబోయే పిల్లలపై దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. పిల్లల మధ్య ఎడం పాటించాలని, ఇంటివద్ద కాన్పులు సూరక్షితం కాదని ఆసుపత్రుల్లో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు సునీత, జీనతున్నిసా, ఫార్మసిస్టు మంగమ్మ, సీహెచ్‌ఓలు భవాని, నాగసురేఖ, రూప, ఏఎన్ఎంలు లలిత, పద్మావతి, చాముండేశ్వరి, సలీమా, ల్యాబ్ టెక్నీషియన్ రాణి ఏస్తర్, సీఓ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

05ATP11_05ATP11.qxd 12-03-2024 AM 12:20 Page 1



# ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోద దేవి

కదిరి, మార్చి 11 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకుంటున్న ప్రజా నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన సతీమణి కందికుంట యశోధ దేవి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేప్రవేశ పెట్టే సంక్షేమ పథకాల తోపాటు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మరోవైపు వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలను వివరిస్తూ ముందుకు సాగారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల 8 నెలల ప్రాంతంలోం వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోగా వివిధ రకాల పన్నులను విధించి ప్రజలపై పెనుభారం మో పారన్నారు. సంక్షేమ పథకాలను అందజేస్తూ మరోరూపంలో పెద్ద ఎత్తున ప్రజల నుంచి లాక్కుంటున్నారని ఆరోపించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేయడమే వైకాపా నిజస్వరూపమని ఆరోపించారు. ఏడు సార్లు విద్యుత్, మూడుసార్లు ఆర్టీసి చార్జీలను పెంచారని, గతంలో ఏ ప్రభుత్వం పెంచని విధంగా చార్జీల ను పెంచడం ఎంత వరకు సమంజసమో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన వైకాపా పెద్దలు ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాలన్నారు. వైకాపా నాయకుల ఒత్తిడితో ఉన్న పరిశ్రమలు కూడా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లే విధంగా అరాచకాలు చేశారని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీల పథకాలను తూచా తప్పకుండా అమలు పరుస్తారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణి ంచాలనే ముందు చూపుతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అ మలు పర్చారని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుం దన్నారు. రైతు సంక్షేమానికి కగతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలుగుదేశం పార్టీ చేసిందని కరువు జిల్లా రైతన్నలకు 90 శాతం సబ్సిడితో డ్రిప్ పరికరాలను అందజేశారన్నారు. హంద్రీనీవా కాలువను పూర్తి చేసి కృష్ణ జలాలను తీసుకొచ్చి అన్ని చెరువులకు నీరందించే మహోత్తరమైన కార్యక్రమం చేపట్టడంతో అన్నదాతలు సంతోష:గా పంటలు పండిం చారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం మాత్రం రైతన్నలను దగా చేశారని, వారికి ఏ విధంగా వెన్నుదన్నుగా నిలబడలేక పోయారన్నారు. నియోజక వర్గంలో మరో మూడు మండలాలకు చెరువులకు నీరందిం చాల్సిలని, నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వం నీరందించలేకపో యిదని తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కందికుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకుని చెరువులకునీరందించే కార్యక్ర మం చేపడుతారన్నార. నిరంతరం పార్టీలకు అతీతంగా అందుబాటులో ఉంటూ వారి సమస్యకు పరిష్కారం చూసే నాయకుడు కందికుంట అని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అంతకు ముందు వార్డు పరిధిలోకి రాగానే కందికుంట యశోధ దేవికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కందికుంట యశోధ దేవి

## రేపటి నుండి ఇంటింటా ఎన్నికల ప్రచారం
### - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్

నల్లచెరువు, మార్చి 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలేపల్లి తండా, పి.కొత్తపల్లి పంచాయ తీల నందు బుధవారం ఉదయం 7 గంటలకు వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ ్యర్థి మక్బుల్ అహ్మ ద్ ఇంటిం టా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. కావున మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వాలంటీర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు అభిమా నులు పెద్దఎ త్తున తరలివచ్చి ఈ కార్యక్రమంను జయప్ర దం చేయాలని మండల కన్వీన ర్ హైదర్‌వలి, జెడ్పిటిసి అనిత విశ్వనాథ్‌రెడ్డి, ఎంపిటిసి మాధవిలత, సర్పంచ్ సోనాళ్ళమ్మ, హైటెక్ రమణలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మక్బుల్‌అహ్మద్

## రైలు క్రింద పడి వృద్దుడు ఆత్మహత్య

నల్లచెరువు,

మార్చి 11, ప్రభాతవార్త:

రైలు క్రింద పడి 62 సంవత్సరాల వయస్సుగల వృద్దుడు ఆత్మహత్మ చేసుకున్న సంఘటన సోమవారం మండల పరిధిలోని యర్రబల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు పి. హైదర్‌వలి (62) కదిరి పట్టణంలోని గాంధీ నగర్‌లో నివాసం ఉంటూ తమలపాలకు వ్యాపారస్తుడు అని, జీవితం మీద విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడు కుటుంబ సభ్యులు తెలిపారు. రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న గేట్‌మెన్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించగా మృతుడి జేబులో ఆధార్‌కార్డు ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. రైల్వే ఎస్సై రహీమ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టమ్ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



మృతి చెందిన పి. హైదర్‌వలి

## టిడిపితోనే భవిష్యత్తు తరాలకు భవిత
### - టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, మార్చి 11, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే భవిష్యత్తు తరాలకు భవిత ఉంటుందని టిడిపి నాయకులు ప్రజలకు తెలిపారు. సోమవారం ఓడిసి మండల కేంద్రంలో జిల్లా మెనార్టీ సెల్ కార్యదర్శి మండోజి ఆరీఫ్‌ఖాన్, మహిళా కార్యదర్శి మస్తానమ్మ, టిడిపి నాయకులు షబ్బీర్, శ్రీనివాసులు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మిని మ్యానిపెస్టోలో రూపొందించిన ఆరు పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ ఆరు పథకాలు అందరి తలరాతలు మాస్తుందన్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలకు చంద్రబాబు అగ్రతాం బూలం ఇచ్చాం న్నారు. మహిళ సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని మహిళ పథకాలపై వివరించారు. 2024 ఎన్నికలు రాష్ట్ర దిశదశ మార్చే ఎన్నికలని ప్రతి ఒక్కరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పుట్టపర్తిలో పల్లె రఘునా థరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటే మన బిడ్డలకు ఉపాధి లభించి మన భవిష్యత్తు దేదీప్యమానంగా వెలుగొందుతందని ప్రజలకు వివరించారు.



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న టిడిపి నాయకులు

## బిసిలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఆలయంలో ప్రత్యేకపూజలు

అమడగూరు,

మార్చి 11 ప్రభాతవార్త

బిసిలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో సోమవారం వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లిపి కిష్టప్ప ఆధ్వర్యంలో బిసిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా బిసి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు 60 శాతం వున్నారని ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో అధిష్టానం పుట్టపర్తి ఎమ్మెల్యే టికెట్ బిసిలకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుని చంద్రబాబునాయుడుకు గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. అంతేకాకుండా బిసి నాయకులు పార్లమెంట్ పరిధిలో శాసనసభ పరిధిలో బిసిల గోడును వినిపించే విధంగా వారికి అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో బిసిలను కరివేపాకులా వాడుకుని పారవేస్తున్నారని అధిష్టానం గమనించి ఈ సారి అయినా ఎమ్మెల్యే టికెట్ బిసిలకు కేటాయించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లిపి రామచంద్ర, దొనకొండ రవణప్ప, ఉప్పుతోళ రంగప్ప, నాగరాజు, పెయింట్ రాము, చెల చౌడప్ప, శంకరప్ప, దండగల వెంకటరమణ, ఉప్పుతోళ్ల శీన, బిసి నాయకులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

# రేపే సర్వసభ్యసమావేశం

ఓబుళదేవరచెరువు, మార్చి 11, ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను అధ్యక్షతన రేపు(బుధవారం) నిర్వహించనున్నట్లు ఎంపీడిఓ వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలియచేశారు. సమావేశపు అజెండాలో పొందుపరచిన అంశాలపై సభలో చర్చించనున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేసే ప్రయత్నంలో అధికార పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు సభలో గళం విప్పే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## చేతికి వచ్చిన పంట భుగ్గి పాలు
### - బాధిత రైతును పరామర్శించిన టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి

ఓబుళదేవరచెరువు, మార్చి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇగళూరు గ్రామానికి చెందిన రైతు, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శబరీష్‌నాయుడుకు చెందిన చేతికి వచ్చిన కొర్ర, అనపంట ఆదివారం రాత్రి అగ్నికి అహుతై భుగ్గిపాలు అయింది. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ కాలిన పంటను పరామర్శించి బాధిత రైతును ఓదార్చాడు. కొర్ర, అనప పంటతో పాటు డ్రిప్పు పరికరాలు పూర్తిగా కాలిపోయాయని దీంతో దాదాపు రూ లక్ష నష్టం జరిగిందని బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం బాధిత రైతుకు అండగా ఉండి అగ్ని ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సామకోటి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. టిఎన్‌టియుసి నియోజకవర్గ కన్వీనర్ నిజాం, నాయుడు రమణ, అంజి నాయుడు, హరిప్రసాద్‌లు ఆయన వెంట ఉన్నారు.



దగ్ధమైన పంటను పరిశీలిస్తున్న సామకోటి

## టిబి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

నంబులపూలకుంట, మార్చి 11, ప్రభాతవార్త:

మండలంలోని 18 మంది టిబి రోగులకు జిల్లా వైద్యాధికారి ఆనంద్‌వర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహార కిట్లు, మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా టిబి రోగులు పౌష్టికాహారం, మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో టిబి మండల సూపర్‌వైజర్ అక్కయ్య, ఫార్మసిస్ట్ ప్రకాష్, పవర్‌గ్రిడ్ అధికారులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి

యల్లనూరు, మార్చి 11 ప్రభాతవార్త

గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ లోకేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 30 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుత్వాసుపత్రిలో జరిగే ప్రసవాల ప్రాముఖ్యతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం శ్రీదేవి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## .పేదల సొంతింటి కలను సహకారం చేసిన ఘనత సీఎం జగన్‌ది - మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 11 ప్రభాతవార్త

.పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతు ందని మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 40, 41, 43 సచివాలయాల పరిధిలోని జగనన్న పేదలందరికీ ఇంటి పట్టాలు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యా ర్డుచైర్మన్ ఓబిరెడ్డి, స్థానిక కార్పొరేటర్‌సంపంగి రామాంజినేయులు, మాజీ కార్పొరేటర్ పోతులయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి మాట్లాడుతూ.. పేదలు సొంతింటి కలను సాకారం చేసుకోవాలంటే ఎన్నో ఏళ్లు శ్రమించాల్సి ఉంటుందన్నారు. నేడు ముఖ్య మంత్రి పేదలందరికీ అర్హత ప్రామాణికంగా జగనన్న కాలనీల ద్వారా ఇంటి స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్ల నిర్మాణం చేయించి ఇస్తున్నారన్నారు. కేవలం ఇళ్లు, ఇంటి స్థలాలు ఇ వ్వడమే కాకుండా ఇంటిపై వారికి సర్వహ క్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను అందిస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని ఆయన సూచించారు. అలాగే అర్బన్ నియోజకవర్గంలో సైతం 25వేల మందికిపైగా పేదలకు ఇంటి స్థలాలను అందించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అనంతను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అశోక్, సరోజమ్మ, గిరిజ, ఆదినారాయణ, రోజా, అనూషలతోపాటు వాలెంటీర్లు పాల్గొన్నారు.



లబ్దిదారులకు ఇంటి పట్టాలను అందిస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

## పిల్లల ఉన్నత భవిష్యత్తు సీఎం జగన్ ఆశయం
### - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ,

మార్చి 11 ప్రభాతవార్త

పిల్లల ఉన్నత భవిష్యత్తు ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను విద్యా వ్యవస్థలో తీసుకొచ్చారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 35వ డివిజన్‌లో ఉన్న ఝాన్సీ లక్ష్మీభాయి పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీని స్థానిక కార్పొరేటర్ కొండ్రెడ్డి రాధ, నగర మేయర్‌వసీంతో కలిసి ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యరకమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరికంలో ఉన్న పిల్లలు ఎవరూ ఆర్థిక కారణాలతో విద్యకు దూరం కాకూడదన్న భావనతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య వ్యవస్థ బలోపేతానికి కృషిచేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు పెంపొందించడోతపాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, కిట్ల రూపంలో అందిస్తున్నారన్నారు. అమ్మఒడి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సీఎం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, క్లస్టర్ కన్వీనర్ మధుసూధన్‌గౌడ్‌లతోపాటు పలువురు కార్పొరేటర్లు స్థానిక నేతలు పాల్గొన్నారు.



పాఠశాల ప్రహరీ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొండ్రెడ్డి రాధ

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు, పుప్పాల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాయాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను సోమ వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. బోగా లకట్ట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీసీతారామస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవరత్నాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరైనట్లు తెలిపారు. మరోమారు ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బాల రమేష్‌బాబు, హరీష్‌రెడ్డి, బాలరంగయ్య, నగరూరు సర్పంచు రుక్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## వైకాపా, టిడిపి మధ్య ఫ్లెక్సీల వివాదం

తాడిపత్రిఅర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య ఫ్లెక్సీల వివాదం రాసుకుంది. సోమవారం శంఖారావం కార్యకమంలో పాల్గొనేందుకు తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తాడిపత్రికి వస్తున్న కారణంగా టిడిపి వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వారు చించివేశారు. దీంతో ఫ్లెక్సీల వివాదం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు మరిన్ని జరుగుతాయేమోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.



టిడిపికి చెందిన ఫ్లెక్సీని చించిన దృశ్యం

## గడపవద్దకే సంక్షేమం - కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వంలో గడప వద్దకే సంక్షేమ పథకాలు అందచేయడంతో జరుగు తోం దని యువనాయ కులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని 6వవార్డులో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన వార్డులోని ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్య లను త్వరితగతిన పరిష్కరించడం జరు గుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనమరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

పుట్లూరు,

మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. గత 22 సోమవా రాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికిగాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఆదికేశవనాయుడు, ఓబులేసు, ఎం.గంగాధర్, కె.రామచంద్రరెడ్డి, ఓ.రామానుజన్‌రెడ్డి, ఓ.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.హరినాథ్‌రెడ్డి, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసు లరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## పెద్దపేటలో నూతన మసీదు ప్రారంభోత్సవం

యాడికి,

మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట గ్రామంలో గ్రామ ప్రజలు, ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నూతన మహమ్మదీయా మసీదును సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువుల చేత ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. రంజాన్ మాస ప్రారంభం సూచికగా ప్రారంభిస్తున్నట్లు గ్రామ పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



నూతన మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## వైసిపి మైనార్టీ నాయకుల విస్తృత ప్రచారం

తాడిపత్రిఅర్బన్,

మార్చి 11 ప్రభాతవార్త

పట్టణంలోని అల్లారఖ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అయూబ్‌తో పాటు మైనార్టీ నాయకులు పెద్దఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయూబ్ మాట్లాడుతూ మైనార్టీ సోదరులు వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

## వాగ్దేవి పాఠశాలలో సరస్వతీపూజ

యాడికి, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాగ్దేవి ప్రైవేటు పాఠశాలలో సోమవారం పాఠశాల కరస్పాండెంట్ శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో సరస్వతీపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలే సిఎం జగనన్న లక్ష్యం
### - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



జగనన్న ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



లబ్దిదారురాలికి రిజిస్ట్రేషన్ పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త

ఇళ్లులేని నిరుపేదల సొంతింటి కలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తలారిచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన జగనన్న ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన నూతన ఇళ్లను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అలాగే ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డీడ్స్‌ను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో నారా లోకేష్ శంఖారావం విజయవంతం



లోకేష్‌తో జె.సి ప్రభాకర్‌రెడ్డి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

తాడిపత్రిఅర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారంనతాడిపత్రిలో చేప ట్టిన శంఖారావం విజయ వంతమైంది. అశేష జనవాహిని మధ్య నారా లోకేష్ ప్రసంగిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏమి అభివృద్ధి చేయలేదని కేవలం ప్రజలను మభ్యపెడు తున్నారన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క కంపెనీ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. అదే తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమ తీసుకొచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వెళ్లాలంటే మళ్లీ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. తాడిపత్రిలో వైసిపి అభివృద్ధి చేసింది ఏమిలేదని అందుకే ప్రజలు రానున్న ఎన్నికల్లో తేదేపా అభ్యర్థి జె.సి అశ్మిత్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇక్కడ చిన్న, పెద్ద పరిశ్రమ లకు అండగా వుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై దర్శనమిచ్చిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్,

మార్చి 11 ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమవారం రాత్రి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధరశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



అశ్వ వాహనంపై పర మేశ్వరుడు

## వెన్నపూసపల్లిలో సరస్వతీ పూజోత్సవం

యల్లనూరు,

మార్చి 11 ప్రభాతవార్త

మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం సరస్వతీ పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ భోగాతి నారాయ ణరెడ్డి, మండల ఎంఇఒ చంద్రశేఖర్‌రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాన్ని పొందాలని సూచించారు. 10వ తరగతి ఫలితం ఒక్కటే జీవితాన్ని శాసించదని మరికొన్ని అవకాశాలు మనకు వున్నాయని గుర్తించి జీవితాన్ని రూపుదిద్దుకోవాలన్నారు. అనంతరం భోగాతి నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విందు భోజనం చేశారు.



సరస్వతిపూజలో పాల్గొన్న దృశ్యం

## వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి,

మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డులో వున్న అగాపే వృద్ధాశ్రమంలో సోమవారం ప్రసాద్ కుమార్తె క్యాథలిన్ ధోని 9వ జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. యాడికి ప్యారడైజ్ విజన్ పాఠశాలలోని 10వతరగతి పరీక్షలు వ్రాయనున్న వంద మంది విద్యార్థులకు ప్రసాద్ ఎగ్జామ్ ప్యాడ్లతో పాటు 200 పెన్నులను అందచేశారు. ఈ కార్యక్రమంలో యేమీమా, లక్ష్మిరెడ్డి, బాలకృష్ణ, విజయ్, బాలు, కనకయ్య, యోగరత్న, మత్తయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అట్టలు పంపిణీ చేసిన దృశ్యం

## చాగల్లులో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్ (పెద్దపప్పూరు), మార్చి 11 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చాగ ల్లు గ్రామంలో యువనాయకు లు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్బంగా గ్రామ స్తులను ప లుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. రానున్న ఎన్నికల్లోనమరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సాయిప్రతాప్‌రెడ్డి

